# శూన్యమందిరం

యం వి. యస్ యన్ అవధానిగారు

పరిగెత్తుకు వెళ్తున్నాను. చటాల్న నాకంటికొకమందిరం కన్పించింది. తలుపు తెరిచివుంది. లోపల ప్రవేశించాను. దానంతటదే మూసుకుంది దానితలుపు. అది ఒకశూన్యమందిరం. లోపలదట్టమైన చీకటిదప్ప యింకేమీలేదు. భయంవేసింది. కూచున్నాను భోరునయేడుస్తూ. తలుపుయెవరోతట్టారు. ద్వారంవంకచూశాను. తలుపు మెల్లిగాతెరుచుకుంది. ఒకబాలిక నవ్వుతూఆడుతూ లోనబ్రవేశించింది. తలుపుమూసుకుంది. నాదుఃఖం మాయమయింది. మెల్లిగాఅడిగాను: నువ్వెవరు? నవ్వుతూచెప్పింది: నాపేరుప్రభాతం. నేనూ, ఆబాలికా యెంతసేపాడుకున్నామో?

*　　*　　*　　*

మళ్లాతలుపుతట్టినధ్వని. తలుపుతెరుచుకుంటూంది. "నేను వెళ్ళిపోవాలి" అంది. రెండుబాష్పబిందువులు విడిచాను. ఆబాలిక వెళ్లిపోయింది. ఒకయువతి లోనబ్రవేశించింది. తలుపుమూసుగుంది. ఆమెనవ్వింది. ఆనవ్వేవేరు. "నీపేరు?" అన్నాను "మధ్యాహ్న"మంది. ఎంతఆనందం! ఏంతసేపాడుకున్నామో? కాలం కనబడలేదు.

*　　*　　*　　*

మళ్లా తలుపుతట్టినధ్వని. నాగుండెలో బండపడింది. "నేను వెళ్లిపోవాలి." "నువ్వా?" ఏడుస్తూ ఆమెచేతులుపట్టుకున్నాను. మెల్లిగానాచేతుల్లోంచి జారిపోయింది. ద్వారందాకావెంబడించాను. లాభంలేదు. ఒకవృద్ధస్త్రీ లోన బ్రవేశించింది. తలుపుమూసుగుంది. నాహృదయం చలించింది. "నీపేరు?"అన్నాను. "సాయంత్ర" మంది. ఎంతభయంవేసింది! క్షణం...యుగం.

తలుపుతట్టినధ్వని. తలుపుతెరుచుకుంది. ఎవరూలేరు. "పదవెళ్లిపోదాం" అంది. "ఎక్కడికి?"అన్నాను. "రా" "నేనురాను." ఈండ్రపడ్డాను. ఏడ్చాను. లాభంలేకపోయింది. నన్నుగొరగొరాయీడ్చుకుపోయింది. తలుపుమూసుగుంది. అది శూన్యమందిరం.